తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
22 మార్చి 2026
సంపుటి 03
సంచిక 163
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## సిబ్బంది లేకుండా యుద్ధానికి సిద్ధం



- టీ-72 ట్యాంకులను అన్‌మ్యాన్డ్ వాహనాలుగా మార్చే ప్రణాళిక
- 2400 ట్యాంకులకు అప్‌గ్రేడ్.. సేవా కాలం పొడిగింపు
- సైనికుల ప్రాణాలకు రక్షణ.. ఆధునిక యుద్ధ వ్యూహాలకు దారి

**డెస్క్, మార్చి 21 (తరంగాలు ప్రతినిధి):** భారత సైన్యం యుద్ధ రంగంలో పెద్ద మార్పులకు శ్రీకారం చుడుతోంది. పాత టీ-72 ట్యాంకులను ఆధునిక సాంకేతికతతో అప్‌గ్రేడ్ చేసి, అన్‌మ్యాన్డ్ కాంబాట్ వాహనాలుగా మార్చేందుకు ప్రణాళిక రూపొందిస్తోంది. సుమారు 2400 టీ-72 ట్యాంకులను ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా మార్చనున్నట్లు సమాచారం. ఈ మార్పులతో ట్యాంకుల సేవా కాలం మరో 15 నుంచి 20 సంవత్సరాల వరకు పెరగనుంది. ఈ కొత్త విధానంలో ట్యాంకులు సిబ్బంది లేకుండానే యుద్ధ కార్యకలాపాలు నిర్వహించగలవు. ముఖ్యంగా ప్రమాదకర ప్రాంతాల్లో సైనికులను పంపకుండా, ఈ ట్యాంకుల ద్వారా మైన్ ఫీల్డ్ దాటడం, ముందస్తు దాడులు, గూఢచారి కార్యకలాపాలు నిర్వహించవచ్చు. అలాగే డీకాయ్ మిషన్లు, హై రిస్క్ ఆపరేషన్లలో కూడా వీటిని వినియోగించనున్నారు. ట్యాంకుల్లో రిమోట్ కంట్రోల్ వ్యవస్థలు, ఆటోనమస్ టెక్నాలజీ, ఆధునిక సెన్సర్లు, ఎలక్ట్రానిక్ సిస్టమ్స్‌ను సమీకరించనున్నారు. పూర్తిగా డిజిటల్ ప్లాట్‌ఫారంగా

➢ మిగతా 2వ పేజిలో..



## భారతీయ రైల్వేలో సరికొత్త శకం

- దేశంలో వందవ వందే భారత్ మైలురాయి
- స్లీపర్ వెర్షన్ సిద్ధం
- బుల్లెట్ రైలు ట్రాక్ పనుల్లో వేగం
- 2027లో తొలి ప్రయాణం ఖరారు
- 'కవచ్ 4.0'తో రైలు ప్రమాదాలకు చెక్
- 1300 కిలోమీటర్లకు విస్తరణ

**న్యూఢిల్లీ, మార్చి 21(తరంగాలు ప్రతినిధి):** భారతీయ రైల్వే ముఖచిత్రం వేగంగా మారుతోంది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా తయారైన వందే భారత్ రైళ్ల సంఖ్య ఇప్పటికే 100 దాటి మైలురాయిని చేరుకుంది. 2026 ప్రారంభంలోనే హౌరా నుండి గౌహతి (కామాఖ్య) మధ్య దేశంలోనే మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 164 వందే భారత్ సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. ఈ రైళ్లు కేవలం వేగాన్నే కాకుండా, విమాన స్థాయి సౌకర్యాలను సామాన్య ప్రయాణీకులకు అందిస్తున్నాయి. రాబోయే కాలంలో 800 వందే భారత్ రైళ్లను పట్టాలెక్కించాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలోనే మొట్టమొదటి హైస్పీడ్ రైలు (దీబశ్రీశ్రీవ్ ఎత్థుఙఅ) ప్రాజెక్టు పనులు ఇప్పుడు కీలక దశకు చేరుకున్నాయి. ముంబై – అహ్మదాబాద్ మధ్య 508 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్‌లో సూరత్ నుండి వాపి మధ్య 97 కిలోమీటర్ల తొలి దశను ఆగస్టు 2027 నాటికి ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే గుజరాత్ విభాగంలో 17 నదులపై వంతెనల నిర్మాణం పూర్తయింది. ఈ ప్రాజెక్టు కోసం స్వదేశీ సాంకేతికతతో తయారవుతున్న 'దీ28' బుల్లెట్ రైలు సెట్లు 2026 నాటికే సిద్ధం కానున్నాయి. సముద్రం లోపల 21 కిలోమీటర్ల పొడవైన టన్నెల్ పనులు కూడా మహారాష్ట్రలో శరవేగంగా

➢ మిగతా 2వ పేజిలో..

## కరీంనగర్‌లో విషాదం.. ఎస్సై ఆత్మహత్య



- భార్య మరణం తర్వాత తీవ్ర మనస్తాపం
- అత్తగారింట్లో ఉరివేసుకుని బలవన్మరణం
- అనాథలైన ఇద్దరు చిన్నారులు

**కరీంనగర్, మార్చి 21 (తరంగాలు ప్రతినిధి):** కరీంనగర్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. భార్య మరణం తర్వాత తీవ్ర మనస్తాపానికి గురైన పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయన, ఇల్లంతకుంట మండలం సీతంపేటలోని తన అత్తగారింట్లో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకోవడం స్థానికంగా విషాదాన్ని మరింత పెంచింది. వివరాల ప్రకారం, సీతంపేటకు చెందిన దివ్యతో చంద్రశేఖర్‌కు 2016లో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న దివ్య, ఈ నెల 18న గన్నేరు పువ్వులు, ఆకులు మిక్సీలో వేసుకుని తాగింది. అనంతరం ఈ విషయం తన తల్లిదండ్రులకు ఫోన్‌లో చెప్పడంతో, కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయింది.

దివ్య మరణం తర్వాత పరిస్థితులు మరింత

➢ మిగతా 2వ పేజిలో..



## తిరుమలలో అత్యాధునిక ఆహార పరీక్షా కేంద్రం ప్రారంభం

- తిరుమలలో అత్యాధునిక ఆహార పరీక్షా కేంద్రం ప్రారంభం
- ప్రసాదాల నాణ్యత పెంపుకు కీలక చర్య
- రూ.25 కోట్లతో వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్
- భక్తులతో మమేకమైన ముఖ్యమంత్రి

**తిరుమల, మార్చి 21(తరంగాలు ప్రతినిధి):** తిరుమల శ్రీవారి భక్తులకు అందించే ప్రసాదాలు, అన్నప్రసాదాల నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు కీలక చర్యలు తీసుకున్నారు. స్టేట్ ఫుడ్ లాబరేటరీ, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన అత్యాధునిక వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. సుమారు రూ.25 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ద్వారా ప్రసాదాల తయారీలో ఉపయోగించే నెయ్యి, పప్పులు వంటి ముడిసరుకుల నాణ్యతను నిరంతరం పరీక్షించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన కుటుంబ

➢ మిగతా 2వ పేజిలో..

## గ్యాస్ సిలిండర్ల చోరీ కలకలం

- యుద్ధ ప్రభావంతో సరఫరాలో కొరత
- బ్లాక్ మార్కెట్‌తో పాటు దొంగతనాలు పెరుగుదల
- సీసీటీవీ వీడియో వైరల్



**బెంగళూరు, మార్చి 21 (తరంగాలు ప్రతినిధి):** ఇరాన్ యుద్ధం ప్రభావంతో దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో కొరత నెలకొన్న నేపథ్యంలో, గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెట్‌తో పాటు చోరీలు కూడా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన గ్యాస్ సిలిండర్ల దొంగతనం కలకలం రేపింది. హెల్మెట్లు ధరించి స్కూటీపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు అపార్ట్‌మెంట్‌లోకి చొరబడి సిలిండర్లను అపహరించడం స్థానికంగా భయాందోళనలకు దారితీసింది. బేగూర్ ప్రాంతంలోని ఒక అపార్ట్‌మెంట్‌ను లక్ష్యంగా చేసుకున్న నిందితులు గురువారం సాయంత్రం అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో నివాసితులు ఉగాది పండుగ సంబరాల్లో నిమగ్నమై ఉండటంతో అపార్ట్‌మెంట్‌లో కదలికలు ఎక్కువగా ఉన్నాయి. ఇదే అవకాశంగా భావించిన దుండగులు పథకం ప్రకారం చోరీకి పాల్పడ్డారు. ఒకరు గేటు తెరిచి లోపలికి వెళ్లగా, మరొకరు బయట స్కూటీ వద్ద వేచి ఉన్నాడు.

లోపలికి వెళ్లిన నిందితుడు ఒక ఇంటిని టార్గెట్ చేసి అక్కడి నుంచి రెండు గ్యాస్ సిలిండర్లను బయటకు తీసుకొచ్చాడు. ఎవరూ గమనించకుండా నెమ్మదిగా వాటిని గేటు వద్దకు

➢ మిగతా 2వ పేజిలో..

## సిద్దిపేట అభివృద్ధిపై హరీశ్ రావు విమర్శలు..



- సీఎంకు బహిరంగ లేఖ
- "మాదే శ్రమ.. మీది శిలాఫలకం" అంటూ వ్యాఖ్యలు
- రూ.1070 కోట్ల పనుల రద్దుపై ఆగ్రహం
- రైతు రుణమాఫీ, రైతుబంధుపై ప్రశ్నలు

➢ 2వ పేజిలో..


## నిందితుల ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్‌పై సుప్రీంకోర్టు ఆందోళన

- విచారణ పారదర్శకతకు ముప్పు అని హెచ్చరిక
- ప్రజల అభిప్రాయాలపై ప్రభావం ఉందని వ్యాఖ్య
- పోలీసుల పాత్రపై కఠిన మార్గదర్శకాల అవసరం



**డెస్క్, మార్చి 21 (తరంగాలు ప్రతినిధి):** నిందితుల ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

➢ మిగతా 2వ పేజిలో..



## ఇరాన్ చమురు కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

➢ 2వ పేజిలో..

# భారతీయ రైల్వేలో సరికొత్త శకం

➢ మొదటి పేజి తరువాయి

జరుగుతున్నాయి.ప్రయాణీకుల భద్రత విషయంలో రాజీ పడకుండా భారతీయ రైల్వే 'కవచ్ 4.0' (ఖుఝుఎష్త్ర 4.0) వెర్షన్‌ను వేగంగా అమలు చేస్తోంది. ఇది స్వదేశీ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్, ఇది ఒకే ట్రాక్‌పై రెండు రైళ్లు ఎదురెదురుగా వచ్చినప్పుడు ఆటోమేటిక్‌గా బ్రేకులు వేసి ప్రమాదాలను నివారిస్తుంది. జనవరి 2026 నాటికి ఈ వ్యవస్థను 1,300 కంటే ఎక్కువ రూట్ కిలోమీటర్లకు విస్తరించారు. ముఖ్యంగా ఢిల్లీ–ముంబై, ఢిల్లీ–హౌరా వంటి రద్దీ మార్గాల్లో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సాంకేతికత వల్ల రైలు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని రైల్వే నిపుణులు భావిస్తున్నారు. రైల్వే స్టేషన్ల ఆధునీకరణలో భాగంగా 'అమృత్ భారత్' పథకం కింద 1,300 కంటే ఎక్కువ స్టేషన్లను ప్రపంచ స్థాయి సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారు. డిజిటల్ టికెటింగ్, స్టేషన్లలో వై–ఫై, అధునాతన వెయిటింగ్ హాళు వంటివి ప్రయాణీకులకు కొత్త అనుభూతిని ఇస్తున్నాయి. కేవలం వేగం, భద్రత మాత్రమే కాకుండా స్వచ్ఛతకు కూడా రైల్వే శాఖ పెద్దపీట వేస్తోంది. 2026 నాటికి మరిన్ని నగరాల మధ్య వందే మెట్రో రైళ్లను కూడా ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. మొత్తానికి భారతీయ రైల్వే ప్రపంచంలోనే అత్యుత్తమ రవాణా వ్యవస్థగా ఎదిగేందుకు అడుగులు వేస్తోంది.

# సిబ్బంది లేకుండా యుద్ధానికి సిద్ధం

➢ మొదటి పేజి తరువాయి

మార్చి, ఐపీ ఆధారిత కమాండ్ ఇంటర్‌ఫేస్ ద్వారా నియంత్రించగలిగే విధంగా అభివృద్ధి చేస్తున్నారు. నెట్‌వర్క్ సెంట్రిక్ వార్‌ఫేర్ వ్యవస్థలతో అనుసంధానం చేసి, రియల్ టైమ్ డేటా షేరింగ్ సాధ్యమవుతుంది. ఈ మార్పుల వల్ల ముందువరుసలో ఉన్న సైనికుల ప్రాణాలకు రక్షణ లభించనుంది. ప్రమాదకర మిషన్లలో మానవ జోక్యం తగ్గి, సాంకేతికత ఆధారిత యుద్ధ విధానాలు మరింత బలోపేతం అవుతాయి. పాత ట్యాంకులను పూర్తిగా మార్చకుండా, ఖర్చు తక్కువగా ఆధునికీకరణ చేయడం ద్వారా సైన్యం సామర్థ్యం పెరుగుతుంది. మొత్తంగా ఈ ప్రణాళిక భారత సైన్యాన్ని భవిష్యత్ యుద్ధాలకు సిద్ధం చేస్తోంది. కృత్రిమ మేధస్సు ఆధారిత యుద్ధ విధానాల వైపు అడుగులు వేస్తూ, పాత ఆయుధాలను ఆధునిక శక్తులుగా మార్చే దిశగా భారత్ ముందుకు సాగుతోంది.

# కరీంనగర్‌లో విషాదం... ఎస్సై ఆత్మహత్య

➢ మొదటి పేజి తరువాయి

ఉద్రిక్తంగా మారాయి. ఆమె మరణానికి చంద్రశేఖరే కారణమని ఆరోపిస్తూ అంత్యక్రియల సమయంలో గ్రామస్తులు ఆయనపై దాడికి యత్నించారు. ఈ సమయంలో దివ్య తండ్రి జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం గమనార్హం. ఈ పరిణామాలు చంద్రశేఖర్‌ను మరింత మానసికంగా కుంగదీసినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనలతో తీవ్ర వేదనకు గురైన చంద్రశేఖర్, కొద్ది రోజుల వ్యవధిలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య మరణం, ఆ తర్వాత వచ్చిన ఆరోపణలు, సామాజిక ఒత్తిడి కలిపి ఆయనను ఈ తీవ్ర నిర్ణయానికి దారి తీసినట్లు స్థానికులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో రెండు చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలారు. గ్రామంలో విషాద ఛాయ లు అలముకున్నాయి. వరుసగా జరిగిన ఈ ఘటనలు స్థానికులను కలచివేస్తుండగా, కుటుంబానికి ప్రభుత్వం తగిన సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గ్యాస్ సిలిండర్ల చోరీ కలకలం

➢ మొదటి పేజి తరువాయి




తీసుకొచ్చి, అనంతరం స్కూటీని లోపలికి తీసుకువచ్చాడు. రెండు సిలిండర్లను స్కూటీపై అమర్చి, బయట ఉన్న తన సహచరుడితో కలిసి అక్కడి నుంచి వేగంగా పారిపోయాడు. ఈ మొత్తం ఘటన కొద్ది నిమిషాల్లోనే జరిగిపోయినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఇంటి వద్ద గ్యాస్ సిలిండర్లు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించగా, ఇద్దరు వ్యక్తులు చోరీ చేసిన విషయం బయటపడింది. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గ్యాస్ కొరత నేపథ్యంలో ఇలాంటి దొంగతనాలు పెరిగే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. అపార్ట్‌మెంట్‌లలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని కూడా హెచ్చరిస్తున్నారు.

# తిరుమలలో అత్యాధునిక ఆహార పరీక్షా కేంద్రం ప్రారంభం



సభ్యులతో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మనవడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమలకు వచ్చిన ఆయన, తన ఆనవాయతీ ప్రకారం సామాన్య భక్తుడిలాగే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా స్వామివారి దర్శనానికి వెళ్లడం విశేషం. దర్శనం అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు అందించగా, టీటీడీ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం ట్రస్టుకు విరాళం ఇవ్వడం చంద్రబాబు కుటుంబ సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా ఒకరోజు అన్నప్రసాద వితరణకు అయ్యే రూ.44 లక్షల విరాళాన్ని అందజేశారు. గతంలో కూడా ఇదే విధంగా పలుమార్లు విరాళాలు అందజేసినట్లు సమాచారం. భక్తులకు అన్నప్రసాదం అందించే కార్యక్రమానికి ఈ విరాళం ఉపయోగపడనుంది. దర్శనానంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనానికి వెళ్లి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించారు. భక్తులతో ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భక్తుల మధ్య కలిసిమెలిసి ఉండడం ద్వారా ఆయన సరళత మరోసారి స్పష్టమైంది.తిరుమలలో అందుతున్న సౌకర్యాలపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. ముఖ్యంగా లడ్డూ ప్రసాదం నాణ్యతపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. దర్శనం మరింత వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఆధునిక సాంకేతికత వినియోగంతో భక్తులకు సౌకర్యాలు మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.



# సిద్దిపేట అభివృద్ధిపై హరీశ్ రావు విమర్శలు..

- సీఎంకు బహిరంగ లేఖ
- "మాదే శ్రమ.. మీది శిలాఫలకం" అంటూ వ్యాఖ్యలు
- రూ.1070 కోట్ల పనుల రద్దుపై ఆగ్రహం
- రైతు రుణమాఫీ, రైతుబంధుపై ప్రశ్నలు



**సిద్దిపేట, మార్చి 21 (తరంగాలు ప్రతినిధి):** సిద్దిపేట అభివృద్ధి అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తూ పలు అంశాలను ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన భవనాలకు ఇప్పుడు రిబ్బన్ కటింగ్ చేస్తూ శిలాఫలకాలపై తన పేరు పెట్టుకోవడం తప్ప ప్రభుత్వం కొత్తగా ఏ పనీ చేయలేదని విమర్శించారు.సిద్దిపేటలో రూ.1070 కోట్ల అభివృద్ధి పనులను ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. ఇప్పటికే పనులు ప్రారంభమైన వెటర్నరీ కాలేజీని సొంత నియోజకవర్గం కొడంగల్‌కు తరలించడం సరికాదని అన్నారు. ఇది రాజకీయ కక్షతో తీసుకున్న నిర్ణయమని విమర్శించారు. అలాగే బీఆర్ఎస్ హయాంలో మంజూరైన ప్రాజెక్టులకే ఇప్పుడు శిలాఫలకాలు వేసుకుంటున్నారని మండిపడ్డారు. రైతు సమస్యలపై కూడా హరీశ్ రావు స్పందించారు. సిద్దిపేటలో 52 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని, 22,819 మంది రైతులు ఇంకా లబ్ధి పొందలేదని తెలిపారు. సీఎం పర్యటిస్తున్న నర్మెట గ్రామంలోనే 350 మంది రైతులకు రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. వరుసగా మూడు సీజన్ల రైతుబంధు బకాయిలు చెల్లించలేదని ఆరోపించారు. మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మద్దతు ధర ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల రైతులు దళారులకు తక్కువ ధరకు పంట అమ్ముకోవాల్సి వచ్చిందని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే సిద్దిపేటలో వ్యవసాయం అభివృద్ధి చెందిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఒకప్పుడు కరువుతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతం ఇప్పుడు రెండు పంటలు పండించే స్థాయికి చేరుకుందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నిందితుల ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్‌పై సుప్రీంకోర్టు ఆందోళన

➢ మొదటి పేజి తరువాయి

చేసింది. మొబైల్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఒక మీడియా సంస్థలా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ, ఈ ధోరణి న్యాయ వ్యవస్థకు సవాలుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. విచారణ పూర్తికాకముందే నిందితుల వివరాలు విస్తృతంగా ప్రచారం కావడం వల్ల కేసులపై ప్రజల అభిప్రాయాలు ముందుగానే ఏర్పడే ప్రమాదం ఉందని కోర్టు అభిప్రాయపడింది. అరెస్టు చేసిన నిందితుల ఫొటోలు, వీడియోలను పోలీసులు అధికారికంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం సరైనదేనా అనే అంశంపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, ఇలాంటి చర్యలు న్యాయ ప్రక్రియపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. విచారణ కొనసాగుతున్న సమయంలోనే నిందితులను ప్రజల ముందుకు ఒక విధంగా చూపించడం న్యాయపరంగా సమస్యాత్మకమని అభిప్రాయపడ్డారు. పిటిషనర్ తరఫున వాదనలు వినిపిస్తూ, నిందితుల ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడం వల్ల వారి వ్యక్తిగత గౌరవం దెబ్బతింటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా, తరువాత వారు నిర్దోషులుగా తేలితే, ముందుగా జరిగిన ప్రచారం వారి జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ఇప్పటికే పోలీసుల మీడియా బ్రీఫింగ్‌పై ఉన్న మార్గదర్శకాల్లో సోషల్ మీడియాను కూడా చేర్చాలని కోర్టును కోరారు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు, సంకెళ్లు వేసిన లేదా తాళ్లతో కట్టిన నిందితుల చిత్రాలను సోషల్ మీడియాలో పంచుకోవడం వారి మానవ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని స్పష్టం చేసింది. ఇలాంటి చిత్రాలు ప్రజల్లో ముందస్తు అభిప్రాయాలను కలిగిస్తాయని, న్యాయపరమైన సమతుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొంది. నిందితుడు అనే పదం ఉన్నంత మాత్రాన ఆయన దోషి అని భావించడం సరైంది కాదని కోర్టు గుర్తుచేసింది.అయితే పోలీసులను నిబంధనల ద్వారా నియంత్రించడం సాధ్యమే అయినా, సాధారణ ప్రజలు సోషల్ మీడియాలో ఇలాంటి సమాచారాన్ని పంచుకోవడాన్ని ఎలా నియంత్రించాలనే అంశం పెద్ద సవాలుగా ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు అవసరమని సూచించింది. ఈ అంశంపై విస్తృతంగా పరిశీలన జరిపి, భవిష్యత్తులో సరైన నియంత్రణ విధానాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# ఇరాన్ చమురు కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

**ఆంక్షల సడలింపుతో భారత్‌కు ఊరట**

**యుద్ధ ప్రభావంతో చమురు సంక్షోభం తీవ్రం**

**దిగుమతులకు సిద్ధమవుతున్న రిఫైనరీలు**

**డెస్క్, మార్చి 21 (తరంగాలు ప్రతినిధి):** ఇరాన్ నుంచి చమురు కొనుగోలుపై అమెరికా విధించిన ఆంక్షలను తాత్కాలికంగా సడలించడం భారత్‌కు ఒక ముఖ్యమైన సానుకూల పరిణామంగా మారింది. ఇప్పటివరకు ఆంక్షల కారణంగా ఇరాన్ నుంచి చమురు దిగుమతులు నిలిచిపోయిన పరిస్థితి ఉండగా, ఇప్పుడు ఆ మార్గం మళ్లీ తెరుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో దేశానికి చమురు సరఫరా పెరిగే అవకాశం ఉండటంతో పాటు, అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న ఒత్తిడి కొంత మేర తగ్గే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం తీవ్ర రూపం దాల్చింది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి మూసివేతతో చమురు రవాణా తీవ్రంగా దెబ్బతింది. గల్ఫ్ ప్రాంతంలోని చమురు క్షేత్రాలపై దాడులు జరగడం కూడా పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరిగి బ్యారెల్‌కు 119 డాలర్లకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రపంచ దేశాలకు కొంత ఊరటనిచ్చేలా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ చమురు కొనుగోలుపై ఉన్న ఆంక్షలను తాత్కాలికంగా సడలిస్తూ, ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన చమురు సరఫరాకు అనుమతి ఇచ్చింది. ఏప్రిల్ 19 వరకు ఈ సడలింపు అమల్లో ఉంటుందని ప్రకటించగా, కొత్తగా ప్రారంభించే సరఫరాలకు ఈ మినహాయింపు వర్తించదని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో అదనంగా పెద్ద మొత్తంలో చమురు మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ రిఫైనరీలు ఇరాన్ నుంచి చమురు దిగుమతి చేసుకునేందుకు సన్నద్ధమవుతున్నాయి. అయితే దీనికి కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం ఉండటంతో పాటు, చెల్లింపులు ఏ కరెన్సీలో జరపాలి అనే అంశంపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. అంతేకాకుండా, సముద్రంలో నిలిచిపోయిన చమురు నిల్వల పరిస్థితిపై ఇరాన్ చేసిన ప్రకటనలపై కూడా వివరణ రావాల్సి ఉంది.మొత్తంగా చూస్తే, ఈ పరిణామం భారత్‌కు తాత్కాలిక ఉపశమనం ఇచ్చే అవకాశమున్నప్పటికీ, యుద్ధ పరిస్థితులు కొనసాగితే చమురు మార్కెట్‌లో అస్థిరత కొనసాగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో ధరల నియంత్రణ, సరఫరా భద్రత వంటి అంశాలపై భారత్ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 22 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

**కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్**



**తరంగాలు, మార్చి:21, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి** :పనుల నిర్వహణలో కాంట్రాక్టు ఏజెన్సీలు ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని 26 వ వార్డు అభివృద్ధిలో భాగంగా పలు నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. వార్డు పరిధిలోని జయశ్రీ టాకీస్ గల్లి, స్వీట్ హౌస్ మరియు ఫారెస్ట్ ఆఫీస్ నుండి పెద్ద కాలువ వరకు సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీదేవి శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డు ప్రజల సౌకర్యార్థం అంతర్గత రహదారులను ఆధునికరిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇప్పటివరకు నిర్మించిన సైడ్ కాలువలు, సీసీ రోడ్డు పనులకు సరైన పద్ధతిలో వాటర్ క్యూరింగ్ చేయాలని, అప్పుడే నిర్మాణాలు పటిష్టంగా ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వార్డును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, పెండింగ్లో ఉన్న ఇతర అభివృద్ధి పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట స్థానిక నాయకులు, వార్డు ప్రజలు కొమ్మ స్వరూప, గుండెబోయిన శివకోటి, బండి వేణు, వేల్పుల శ్రీను, దోనాల రవి, కొమ్మ వీరస్వామి, అడుప రాంబాబు, చల్ల కర్ణాకర్, బోయ యాకేందర్, కీర్తి శివ, నాడెం రామకృష్ణ, నాడెం సందీప్, మనగాని సాంబయ్య, దోర్నాల శ్రీధర్, సంఘం రమేష్, ఉదయగిరి శివ, నీరటి రంజిత్, శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

- 300 మంది లబ్ధిదారులకు 1 కోటి10 లక్షల రూపాయల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తరంగాలు, మార్చి:21, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి** : నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 300 మంది వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది సి ఎం ఆర్ ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 1 కోటి10 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ 300 మందికి 1 కోటి 10 లక్షల రూపాయలు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్ పొన్నం నరసింహారెడ్డి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గా వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు
- కేసముద్రం టౌన్ మైనార్టీ అధ్యక్షులు ఎండి రషీద్ ఖాన్



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, మార్చి. 21, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈద్గా ప్రార్థనల్లో కేసముద్రం టౌన్ మైనార్టీ అధ్యక్షులు ఎండి రషీద్ ఖాన్ కుమార్తె కుమారుడు ఈద్గా రంజాన్ ప్రార్థనలో పాల్గొన్నారు. కేసముద్రం మున్సిపాలిటీలోని ముస్లిం సోదరులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకున్నారు అనంతరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రార్థనల అనంతరం అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సౌహార్దం నెలకొనాలని ఆకాంక్షించిన ఆయన, పర్వదినాలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలవాలని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తాయని చెప్పారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని రషీద్ ఖాన్ పిలుపునిచ్చారు.

# అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి





- ఈద్గా లో ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**తరంగాలు, మార్చి:21, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి:** అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గ పట్టణంలోని మాదన్నపేట రోడ్డు శివారులోని ఈద్గా నందు ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి దోహద పడతాయని అన్నారు. మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. కులమతాలకు అతీతంగా నిరుపేద ముస్లింలకు అత్యధిక ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం సోదరులు చేసే ప్రతి ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి, అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఈద్గా నందు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన సిసి రోడ్డు మరియు సిసి ఫ్లాట్ ఫామ్ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్ లు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళ అనుబంధ సంఘ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# పట్టణంలో ఆశా వర్కర్ల భారీ ప్రదర్శన, రాస్తారోకో






- పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి
- ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మె చేస్తాం
- బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు - గోనె యువరాజు

**తరంగాలు, మార్చి:21, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు అమరవీరుల స్తూపం వరకు ఆశా వర్కర్లు తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్స్ యూనియన్( బి ఆర్ టి యు అనుబంధ ) సంఘం ఆధ్వర్యంలో ఆశాలకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించి రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా, మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల రూపాయల వేతనం కచ్చితంగా ఇస్తామని చెప్పి మాట తప్పిందని, ఆశా వర్కర్లు రెండు సంవత్సరాలుగా వేచి చూసి మూడుసార్లు బడ్జెట్ లు ప్రవేశ పెట్టాక ప్రభుత్వం మీద నమ్మకం పోయి రోడ్డు మీదకి వచ్చారని, ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి నిధుల కేటాయింపు చేయాలని పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, పారితోషికంలో లేనటువంటి పనులను ఆశాలతో వైద్య అధికారులు చేపిస్తున్నారని, జాబ్ చార్ట్ ప్రకారం పనులు చేయించాలని లేదంటే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని, మంగళవారం రోజున కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని, అయినా స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడి చేసి నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, జిల్లా కార్యదర్శి సంధ్య, నాయకులు సాలమ్మ, సంధ్య, అనిత, వసుమతి, రమ, సునీత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి ఎమ్మెల్యే కోరం



- ఆజాద్ నగర్,జె.కె, ఓసి ఈద్గాలలో మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు ప్రతినిధి మార్చి 21, ( తరంగాలు):**

ఇల్లందు పట్టణ, మండల శివారులోని ఈద్గా నందు ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు పవిత్రమైన రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఇల్లందు నియోజకవర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ మధ్య ప్రేమ, కరుణ, సహనాన్ని పెంపొందించే గొప్ప పండుగ అన్నారు. ఖురాన్ అవతరించిన ఈ రంజాన్ మాసంలో మైనార్టీ సమాజం ఉపవాస దీక్షలకు మాత్రమే పరిమితం కాకుండా, వారు నియమ నిష్టలతో,క్రమ శిక్షణతో కూడిన ప్రార్ధనలు చేయడం అభినందనీయం అని. ఈ రంజాన్ మాసంలో జకాత్,ఫిత్రా రూపంలో పేదలకు చేసే ధనధర్మాలు, సమజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అని అన్నారు. మా ప్రజా ప్రభుత్వం మైనార్టీ వర్గం సంక్షేమానికి అనునిత్యం పనిచేస్తుందని తెలిపారు. ఆజాద్ నగర్ లో ఈద్గా మైనార్టీ సోదరులు ప్రార్ధన నిర్వహించే స్థలం వారికే కెటాయించేందుకు ప్రభుత్వ పక్షాన కృషి చేస్తాం అని హామీ ఇస్తూ, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,ఇల్లందు మున్సిపాలిటి చైర్మెన్ శ్రీమతి దొడ్డా కిరణ్ మిత్ర డానియల్ ,వైస్ చైర్మెన్ పెండ్యాల రాజు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి,మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్,మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ పులిగండ్ల మాధవరావు, నాయకులు బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస్,గందె సదానందం, సుదర్శన్ కోరి,కౌన్సలర్స్ ఎస్.కె సైదిమియా,అజ్మీర వంశీ, గొపగాని రాజు,మెరుగు కార్తీక్, రమ్య జాన్సన్,ఉల్లింగ విజయలక్ష్మీ సతీష్,ఎండీ జాఫర్,నీలపు రమేష్, నాయకులు ఎండీ మునావర్,కమల్ కోరి,రేఖ రవిశంకర్,చెనిగరపు రమేష్ పలువురు కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గోన్నారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్



**ఇల్లందు ప్రతినిధి మార్చి 21, ( తరంగాలు):** రంజాన్ పర్వదినం సందర్భంగా ఇల్లందు పట్టణ ఏక్త హౌస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన,సేమియా తేనెటీ విందుకు అబ్దుల్ మన్నన్ కుమారుడు మున్నాఫ్ ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏక్త హౌస్ టిమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, మార్చి.21, తరంగాలు:**కేసముద్రం మున్సిపాలిటీ దన్నసారి గ్రామానికి చెందిన అజిత్ రెడ్డి -గంగాభవాని కుమార్తె యువనిక రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారి ఇలాంటి జన్మదిన వేడుకలు శత జన్మదిన వేడుకలు కావాలని అలాగే చిన్నారి ఆయురారోగ్యాలతో మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని సమాజానికి మంచి స్పూర్తిని ఇవ్వాలని ఆశిస్తూ ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న పాల్గొన్నారు.

## తాండ్ర గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి. సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మార్చి 21 తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో శనివారం రోజు నూతన 2400 మీటర్ల సీసీ రోడ్డు పనులను ఆ గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అభివృద్ధి పథంలో గ్రామాన్ని అగ్రగామిగా నిలబెట్టాలనే సంకల్పంతో ఆయన తాజాగా భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అన్ని వీధుల్లో రాబోయే రోజుల్లో సీసీ రోడ్లు నిర్మించేలా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామనితెలిపారు,గ్రామంలో డ్రైనేజ్, వీధి దీపాలు, పరిశుభ్రత,రోడ్లకుఅధికప్రాధాన్యతనిస్తున్నామన్నారు.మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా గ్రామంలో మురుగునీటి సమస్య లేకుండా.రవాణాసౌకర్యాలుమెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.రోడ్డు పనుల నాణ్యత విషయంలో రాజీపడకుండా, త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతోఅవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి పౌరుడుబాధ్యతయుతముగా నడుచుకున్నప్పుడే మంచి సమాజనిర్మాణంజరుగుతుందని తెలిపారు.ఈ పనుల ప్రారంభోత్సవాల్లో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ఉపసర్పంచు ఎట్టి సరిత విజయ్ , వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో వెల్లివిరిసిన మత సామరస్యం





- గంగా-జమున తహజీబ్‌కు అద్దం పట్టిన 'దావతే ఇఫ్తార్'
- సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి. 21, తరంగాలు:**
కేసముద్రం మండల ప్రజలు మత సామరస్యానికి నిలయంగా, గంగా-జమున తహజీబ్‌కు ప్రతీకగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో 'దావతే ఇఫ్తార్' వేడుక కన్నుల పండువగా జరిగింది. సమ్మి గౌడ్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక సమ్మేళనంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదరులకు స్వయంగా ఇఫ్తార్ విందును వడ్డించి తన ఉదారతను చాటుకున్నారు.అల్లాహ్ కృప.. ప్రజా ప్రతినిధుల చొరవ: ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ "ముఖ్యంగా స్థానిక కాంగ్రెస్ వార్డు ప్రతినిధులు తండ సంపత్ గౌడ్, పలుస పద్మా వెంకన్న గౌడ్, కంచ రాజు కుమార్, బోనగిరి జ్యోతి, జనిగల అనిల్, యూత్ ఉపాధ్యక్షులు పలుస రాకేష్ గౌడ్, షబ్బీర్ కోరిక మేరకు, వారిపై ఉన్న ప్రేమ,గౌరవంతో ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పవిత్రమైన కార్యం నిర్వహించే భాగ్యం కలగడం కేవలం ఆ అల్లాహ్ కృప వల్లే సాధ్యమైంది" అని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షణకు, త్యాగానికి మరియు సోదరభావానికి ప్రతీక అని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ఉప్పరపల్లిలో ఈ రకమైన ఐక్యత చూడటం గర్వకారణంగా ఉందని, భవిష్యత్తులోనూ అందరం కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ఇటువంటి సామాజిక కార్యక్రమాలకు, పేద ప్రజల సేవకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ ఆధ్యాత్మిక వేడుకలో ముస్లిం కుల పెద్దలు మహమ్మద్ అమిరుద్దీన్, మహమ్మద్ పర్వేజ్ ఆలం (మొల్సబ్) ,మహమ్మద్ షబ్బీర్, రియాజ్, అజ్మాత్, గోర్మియా, అల్లవుద్దీన్, ఆజ్మీ యా, రహీంపాషా, సలీం పాషా, యాకుబ్, సర్వల్, రజాక్, గౌస్, నజీర్, సలీం పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు మరియు వార్డు ప్రతినిధులు: గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీతా కుమార స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, పలుస వెంకన్న, నలకుర్తి ఉప్పలయ్య, పందిరి రాజు, పబ్బతి సారంగం, తండా శ్రీనివాస్, పలుస సంపత్, కోమాకుల రమేష్, బోనగిరి వీరయ్య, టేకుల మల్లారెడ్డి, అడపా రమేష్, ఎటు రోజు పరిపూర్ణ చారి, వత్సల సాంబయ్య, ఎసల్ల రాజు, జీజుల సందీప్, భోనగిరి రమేష్, గుండా కార్తీక్, పలుస రాకేష్, గై వెంకన్న, శాగంటి రాములు, శాగంటి శ్రీనివాస్, ఎసల్ల సత్యం, తండా వెంకటేశ్వర్లు, బండారు అనిల్, మంద విక్రమ్, కంది సుధాకర్, పోలపాక ఉప్పలయ్య, రాజబోయిన యాదగిరి, కంచ కట్టయ్య, రవిచంద్ర, ఆవుల బాబు, ముదురుకోల రమేష్, పోల్దాసు సూరయ్య, బండారు వేణు, ముదురుకోల సంతోష్, పలుస నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి ఆదర్శంగా నిలుస్తున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్





**కల్వకుర్తి.మార్చి 21. తరంగాలు ప్రతినిధి.**
కడ్తాల్ మండల కోండ్రిగాన్ బోర్డ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో పెద్దిరెడ్డి చెరువు తండకు చెందిన వడ్త్యావత్ నంద్యా నాయక్ ఆకస్మిక మరణించడం జరిగింది.శనివారం నంద్యా నాయక్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడుద్దని ఎప్పుడు ఏలాంటి సహాయం కావాలన్నా అండగా ఉంటానని ధైర్యం చెప్పి తన రాధాకృష్ణ మెమోరియల్ చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.అలాగే కడ్తాల్ మండలఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇంద్రనగర్ తండకు చెందిన సభావత్ లక్ష్మి రాత్రి ఆకస్మిక మరణం వారి కుటుంబానికి పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రాధాకృష్ణ మెమోరియల్ చారి ట్రబుల్ ట్రస్ట్ తరఫున తక్షణ సహాయంగా 5000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.అలాగే ఎక్వాయిపల్లి యువ నాయకుడుమహేష్ యాదవ్ ఐదువేల రూపాయలు సభావత్ లక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేయడంజరిగింది.ఈసందర్భంగా మృతుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా బిఆర్ఎస్ నాయకులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ తన చారిటబుల్ ట్రస్ట్ నుండి చనిపోయిన సభావత్ లక్ష్మి. వడ్త్యావత్ నంద్యా నాయక్ ఇద్దరి కుటుంబాలకు 10000 వేల రూపాయలు మృతుల కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగిందని ఎంతో గొప్ప విషయమని వారికి మృతుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్, డైరెక్టర్ వెంకటయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు నాయక్, నాయకులు మల్లేష్, శ్రీశైలం, గోపి, బాలు, మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాస్తు శాస్త్రవేత్త పండితుల షష్టిపూర్తి

- పండితుల దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ అల్లం రామ నాగేశ్వరరావు

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి.21, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన సీనియర్ విశ్వబ్రాహ్మణ వాస్తు శాస్త్ర వేద పండితులు ఉమాదేవి, ప్రభాకరాచారి షష్టిపూర్తి మహోత్సవ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు



జాతీయ దిన పత్రిక
తరంగాలు

# విప్లవ వీరుల వర్ధంతి సభలు ఘనంగా నిర్వహించాలి




- మార్చి 21 నుండి 30 వరకు షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల 95వ వర్ధంతి సభలు
- పి డి ఎస్ యు- పి వై ఎల్ సంఘాల పిలుపు

**నల్గొండ అర్బన్, మార్చ్ 21, తరంగాలు** :బ్రిటిష్ వలస పాలనపై తిరుగుబాటు జెండాఎత్తి విప్లవాగ్ని రగిలించిన యువ కిషోరాలు షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా జరపాలని పి వై ఎల్. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, పి డి ఎస్ యు.జిల్లా ప్రధాన కార్యదర్శి కామల్ల సంజయ్ లు పిలుపు నిచ్చారు.నల్లగొండ నగరంలో పి వై ఎల్ - పిడిఎస్ యు. రాష్ట్ర కమిటీలు ప్రచురించిన భగత్ సింగ్ 95వ వర్ధంతి వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత దేశంలో సామ్యవాదం, సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం, సమసమాజాన్ని స్వప్నించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అమరులై నేటికీ 95 ఏండ్లు గడుస్తుందని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి యుక్త వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన యోధులని అన్నారు. బ్రిటిష్ పార్లమెంట్ పై పొగ బాంబులు విసిరి వెన్నులో వణుకు పుట్టించారని అన్నారు. భగత్ సింగ్ సాహసం, తెగువ, త్యాగనిరతి,దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి దాయకం అని అన్నారు. నాడు అనేకమంది యువకులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేస్తే నేటి యువత డ్రగ్స్, గంజాయి, మాదక ద్రావ్యాల మత్తులో మునుగుతూ ప్రశ్నించడం మరిచి పోయారని అన్నారు. పాలకుల పాదాసేవలో పడి కులం, మతం అంటూ విద్వేషాలు రెచ్చగొట్టే వారివెంటే ఉంటున్నారని అన్నారు. దేశంలో , రైతు, కార్మిక చట్టాలు కార్పొరేట్ కు అనుకూలంగా మలచబడ్డాయాని అన్నారు. మహిళలకు రక్షణ లేదని, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని తెలిపారు. మరోవైపు అమెరికా, ఇజ్రాయేల్ సంయుక్త దాడిని ఇరాన్ పై కొనసాగిస్తుంటే కనీసం నివారించే వైపుగా కేంద్రం లేదని అన్నారు. ఫలితంగా గ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగాయని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద దాడులు, దేశంలో విధానాలను నిరసిస్తూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు.మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్ నాయకులు ప్రభు, కే. నరేష్, ఆర్. వెంకన్న, రాజ్ కుమార్, డి. స్వామి, మణికంఠ, బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నగూడెంలో ఘనంగా రంజాన్ వేడుకలు

- మజీద్ వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు



**నర్సింహులపేట, మార్చి 21 తరంగాలు**
నర్సింహుల పేట మండలంలోని రామన్నగూడెం లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రార్థనల్లో ముస్లిం సోదరులు మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకున్నారు అనంతరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సౌహార్దం నెలకొనాలని ఆకాంక్షించిన ఆయన, పర్వదినాలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలవాలని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తాయని చెప్పారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ ఎండీ. మహబూబ్ ఖాన్, మొలిసాబ్ గౌస్ మియా , యాకుబలి, యాకుబ్ జాని, యాకూబ్, గుంశావళి, రియాజ్, నజీర్, సుఫియాన్, షేక్ జమాల్, భాష, అంజాద్,ఇర్ఫాన్ ఇమ్రాన్,రంజాన్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు టీ-షర్టుల పంపిణీ

- ఆదర్శంగా నిలిచిన గుర్రపు నిఖిల్ గౌడ్



**ఐనవోలు, మార్చి 19 (తరంగాలు ):**
సమాజంలో కష్టపడి పనిచేసే గీత కార్మికులకు అండగా నిలవడం అభినందనీయమని పంతిని గ్రామ గౌడ సంఘం నేతలు కొనియాడారు. ఐనవోలు మండలం పంతిని గ్రామంలో గురువారం గీత కార్మికులకు గుర్రపు నిఖిల్ గౌడ్ ఉచితంగా టీ-షర్టులను పంపిణీ చేశారు.? గ్రామానికి చెందిన గుర్రపు నిఖిల్ గౌడ్ తన సొంత ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని 50 మంది గీత కార్మికులకు, ఒక్కొక్కరికి రెండేసి చొప్పున మొత్తం 100 టీ-షర్టులను అందజేశారు. గీత కార్మికుల సంక్షేమం కోసం తనవంతు సాయంగా ప్రతి సంవత్సరం ఇలాగే రెండేసి టీ-షర్టులను పంపిణీ చేస్తానని నిఖిల్ గౌడ్ ఈ సందర్భంగా ప్రకటించారు.? యువత ఇలాంటి సేవా కార్యక్రమాలతో ముందుకు రావడం హర్షణీయమని గ్రామ గౌడ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గీత కార్మికులకు అవసరమైన వస్తువులను పంపిణీ చేసిన నిఖిల్ గౌడ్‌ను గ్రామస్తులు అభినందించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు బండి కుమారస్వామి గౌడ్, లక్ష్మణ్, సమ్మెట రాజు, శ్రీను, బండి వేణు, బండి రమేష్, సాంబమూర్తి, ఆకుల కుమారస్వామి మరియు ఇతర గౌడ సంఘం సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి






హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**హనుమకొండ ప్రతినిధి : మార్చి 21, తరంగాలు :** అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాని కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం లేదని, ప్రతీ ఒక్కరూ ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ, హనుమకొండ జిల్లా, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని కాకతీయ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీ శాఖాధికారి బి. లావణ్య, ఫారెస్ట్ కాంప్లెక్స్, సుబేదారినుంచి కాకతీయ జూలాజికల్ పార్క్ వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పర్యావరణ పరిరక్షణపై ప్రాధాన్యతను వివరించారు. మట్టి పాత్రల్లో నీరు, ఆహారం ఉంచడం ద్వారా పక్షులు, జీవజాలానికి సహాయపడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ బి. మయూరి, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు ఇందారం నాగేశ్వర్ రావు, చెలుపూరి శ్యామ్ సుందర్, పిట్టల రవి బాబు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిప్పని రాధిక, జిల్లా అటవీ శాఖ సిబ్బంది, జూ పార్క్ సెక్షన్ ఆఫీసర్లు సురిదాస్, శివ కుమార్, బీట్ ఆఫీసర్లు శారద, శ్వేత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# నితిన్ మళ్లీ గాడిలో పడేనా?



టాలీవుడ్ హీరో నితిన్ ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్ లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో, 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది.రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా, కొత్త తరహా కథలతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

# భగత్‌సింగ్ త్యాగాలు యువతకు మార్గదర్శకం

- నాయకుల సందేశం
- విద్య, ఉపాధి హక్కుల కోసం యువత ఉద్యమించాలి.
- రాష్ట్రవ్యాప్తంగా భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ల 95 వ, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలి
- పీడీఎస్‌యూ, రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, పీవైఎల్ రాష్ట్ర శివ ల పిలుపు.



**కారేపల్లి టౌన్,మార్చి 21,తరంగాలు:ఖమ్మం జిల్లా** కారేపల్లి మండల కేంద్రంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు బానోత్ దేవేందర్, పీవైఎల్ రాష్ట్ర నాయకుడు శివ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాలను విస్తృతంగా, ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి విద్యాసంస్థలో విప్లవ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ యువతలో చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ (1907--1931) భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహావిప్లవకారుడని, కేవలం 23 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఎదురు నిలబడి దేశ స్వాతంత్ర్యానికి తన ప్రాణాలను అర్పించిన గొప్ప వీరుడని కొనియాడారు. “ఇంక్విలాబ్ జిందాబాద్” అనే నినాదంతో యువతలో విప్లవ స్ఫూర్తిని నింపిన ఆయన, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి 1931 మార్చి 23న లాహోర్ జైల్లో ఉరి శిక్షను చిరునవ్వుతో స్వీకరించిన ఘట్టాన్ని వారు స్మరించారు. భగత్‌సింగ్ చిన్ననాటి నుంచే దేశభక్తి భావాలతో పెరిగారని, జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ ఆయన మనసుపై తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతు తెలిపినా, చౌరీచౌరా ఘటన తర్వాత విప్లవాత్మక మార్గాన్ని ఎంచుకున్నారని వివరించారు. 1929 లో బటుకేశ్వర్ దత్‌తో కలిసి ఢిల్లీ సెంట్రల్ అసెంబ్లీలో హానికరం కాని బాంబులు విసిరి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గళమెత్తిన ఘటనను ప్రస్తావించారు. అలాగే జైలులో ఖైదీల హక్కుల కోసం 116 రోజులపాటు నిరాహార దీక్ష చేపట్టి పోరాట స్ఫూర్తిని చాటిన గొప్ప నాయకుడని అన్నారు.నేటి స్వాతంత్ర్య భారతదేశ పరిస్థితులపై వారు ఆందోళన వ్యక్తం చేస్తూ దేశంలో కుల, మత, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని, సామాజిక న్యాయం బలహీనపడుతోందని విమర్శించారు. విద్యా రంగం పూర్తిగా వ్యాపారంగా మారి ప్రతి ఏటా లక్షలాది మంది పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశం ఇప్పటికీ పేదలకు నాణ్యమైన, సమాన విద్యను అందించలేకపోవడం బాధాకరమని అన్నారు. అదే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ మూసివేస్తున్నారని, దీని వల్ల నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమవుతోందని ఆరోపించారు. కార్పొరేట్ పెట్టుబడిదారులకు దేశ సంపదను కట్టబెడుతున్న విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. అంతర్జాతీయ రాజకీయాలపై స్పందిస్తూ ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను తీవ్రంగా ఖండించాలని, ప్రపంచంపై ఆధిపత్యం కోసం జరుగుతున్న యుద్ధ రాజకీయాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అలాగే యూజీసీ సమానత్వ మార్గదర్శకాలపై సుప్రీంకోర్టు విధించిన స్టేను ఎత్తివేసి విద్యలో సమానత్వాన్ని సాధించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ మహబూబాబాద్ జిల్లా నాయకుడు గణేష్‌తో పాటు పీడీఎస్‌యూ--పీవైఎల్ నాయకులు ప్రమోద్, రాజేష్, కళ్యాణ్, ప్రదీప్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు గణేష్, ప్రమోద్, రాజేష్, కళ్యాణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా జనని ఫౌండేషన్

•రూ. 5వేలు అందజేసిన జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్





**కల్వకుర్తి, మార్చి 21,తరంగాలు** : మృతుని కుటుంబానికి జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5వేలు అందజేసిన జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ అండగా నిలిచారు.కలకొండ గ్రామానికి చెందిన నక్కరికంటి లక్ష్మయ్య గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నాడు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ వారి నివాసానికి వచ్చి లక్ష్మయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో. వార్డ్ మెంబర్ రంజి నాయక్, వార్డ్ మెంబర్ సరోజ లక్ష్మణ్ నాయక్, వార్డ్ మెంబర్ మంగళ సునీత నారయ్య, డొంకి సాయిలు, నాయిని నాగేష్, నాగిళ్ల మాసయ్య, బచ్చుమోని మల్లేష్ యాదవ్, బూరెల సుమన్ గౌడ్, సముద్రాల దుర్గయ్య,నాయి నివెల్లయ్య, గోరంట్ల శ్రీశైలం. బూరెల శేఖర్,నక్కరికంటే అంజి. తాండ్ర మల్లేష్, కలకొండ మాజీ ఉపసర్పంచి, నకరికంటి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యాదమ్మ భౌతిక దేహానికి నివాళులు



**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 21,తరంగాలు** : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పొలపెల్లి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.మరణవార్త తెలుసుకున్న పలువురు నాయకులు ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య,గౌడ కుల సంఘం ఉప సర్పంచ్, కల్లుగీత కార్మిక సంఘం వరంగల్ జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూరయ్య గౌడ్ , బిఆర్ఎస్ శ్రేణులు అంబటి ఎల్లస్వామి , నాయి బ్రాహ్మణ సంఘం పెద్దలు, మాజీ ఉప సర్పంచ్ మడ్డి రాజ్ కుమార్,కాలని యువజన సంఘం నాయకులు సట్ల రాజేష్, రాకేష్,సలీమ్, తదితరులు ఉన్నారు.

## మజ్జిగతో ఆరోగ్యం వేసవిలో సహజ శీతల పానీయం

•శరీరాన్ని చల్లగా ఉంచే ఉత్తమ పానీయం
•జీర్ణశక్తికి మేలు చేసే గుణాలు
•డీహైడ్రేషన్ నివారణలో కీలకం



**డెస్క్, మార్చి 21 తరంగాలు : ప్రతినిధి)**: వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి మజ్జిగ అత్యంత ఉపయోగకరమైన సహజ పానీయం. ఇది తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండటంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. శరీరంలో నీటి లోపాన్ని తగ్గించి డీహైడ్రేషన్‌ను నివారించడంలో మజ్జిగ కీలక పాత్ర పోషిస్తుంది. మజ్జిగలో ప్రోబయోటిక్స్ సమృద్ధిగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక గ్లాస్ మజ్జిగ తాగడం వల్ల జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది. వేసవిలో చెమట ఎక్కువగా రావడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ తగ్గిపోతాయి. మజ్జిగలో ఉండే పోషకాలు ఈ లోటును భర్తీ చేస్తాయి. శరీరానికి శక్తిని అందించి అలసటను తగ్గిస్తుంది. ముఖ్యంగా బయట పని చేసే వారికి ఇది చాలా ఉపయోగకరం. మజ్జిగలో ఉప్పు, జీలకర్ర పొడి, కరివేపాకు కలిపి తాగితే మరింత ఆరోగ్యకరం. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా రుచిని కూడా పెంచుతుంది. రోజూ మజ్జిగను ఆహారంలో భాగం చేసుకోవడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అయితే మజ్జిగను అతిగా తీసుకోవడం మంచిది కాదు. రాత్రి సమయంలో తాగడం కొందరికి సమస్యలు కలిగించవచ్చు. కాబట్టి మితంగా తీసుకోవడం మంచిది. మొత్తంగా మజ్జిగ వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడే సహజ పానీయంగా చెప్పవచ్చు.

## అల్లా దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి





• రంజాన్ సందర్భంగా ఈద్గాల్లో మంత్రి ప్రత్యేక ప్రార్థనలు
• ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ (ప్రతినిధి,మార్చి 20,తరంగాలు** : అల్లాహ్ దీవెనలతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని ఎల్‌బీ నగర్, మట్టేవాడ (పోతన నగర్), ఖిలా వరంగల్ ఈద్గాల్లో ముస్లిం సోదరులతో శనివారం కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ పండుగ సోదరభావం, దాతృత్వం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.మత సామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు, స్థానిక ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.





## భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం






• ఫ్లోరింగ్ పనులకు శ్రీకారం
• రూ.29.70 లక్షలతో పనులు ప్రారంభం
• మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు
• మంత్రి కొండా సురేఖ

**వరంగల్, మార్చి 21 తరంగాలు : (ప్రతినిధి)**:భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం అని మంత్రి కొండ సురేఖ అన్నారు.గ్రేటర్ వరంగల్ పరిధిలోని 19వ డివిజన్‌లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మంత్రి కొండా సురేఖ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు . బల్దియా సాధారణ నిధులతో రూ. 29.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు మేయర్ గుండు సుధారాణి తో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ద్వారా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఆలయాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సంకల్పం వ్యక్తం చేశారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆలయ పరిసరాలను శుభ్రంగా, సౌకర్యవంతంగా ఉంచడం కూడా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు పూర్తయితే భక్తులకు మరింత సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. మొత్తంగా ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరగడంతో పాటు, ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు.



## బెల్లం ఆరోగ్య రహస్యం సహజ మిఠాయిలో ఔషధ గుణాలు

•రక్తహీనతకు సహజ పరిష్కారం
• జీర్ణశక్తిని మెరుగుపరచే శక్తి
• శరీర శుద్ధికి ఉపయోగకరం




**డెస్క్, మార్చి 21 తరంగాలు** : బెల్లం మన భారతీయ ఆహారంలో ముఖ్యమైన భాగం. తెల్ల చక్కెరకు బదులుగా బెల్లం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో ఐరన్, కాల్షియం, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉండటంతో శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. బెల్లం రక్తహీనత సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మహిళలు, యువతులు దీన్ని ఆహారంలో చేర్చుకుంటే ఐరన్ లోపాన్ని తగ్గించుకోవచ్చు. రక్తం శుద్ధి కావడంలో కూడా ఇది సహాయపడుతుంది. రోజూ కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల శరీరానికి బలం వస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో బెల్లం చాలా ఉపయోగకరం. భోజనం చేసిన తర్వాత చిన్న ముక్క బెల్లం తింటే జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది. గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. కడుపు శుభ్రంగా ఉండేలా చేస్తుంది. చలికాలంలో బెల్లం తీసుకోవడం మరింత ప్రయోజనకరం. ఇది శరీరానికి వేడి అందిస్తుంది. దగ్గు, జలుబు సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. బెల్లం, అల్లం కలిపి తీసుకుంటే గొంతు సమస్యలు తగ్గుతాయి. అయితే బెల్లం కూడా మితంగా తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే షుగర్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. మధుమేహం ఉన్నవారు వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవాలి. మొత్తంగా బెల్లం సహజమైన, ఆరోగ్యకరమైన మిఠాయి అని చెప్పవచ్చు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 22 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# మైనార్టీల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం





- వర్ధన్నపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు
- రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు







**వర్ధన్నపేట ప్రతినిధి , 21మార్చి, తరంగాలు** : మైనార్టీల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.
పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ఈద్–ఉల్–ఫితర్ ప్రత్యేక ప్రార్థనల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు పలుగురికి ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా తో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, క్రమశిక్షణ, దానగుణం, సోదరభావానికి రంజాన్ పండుగ ప్రతీక అని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ పండుగ చివరి రోజు పండుగను జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడుపడం సంతోషకరంగా ఉందన్నారు. ఈద్గాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి వసతులు కల్పించడం జరిగిందన్నారు.
మైనార్టీల ఆర్థిక స్వావలంబన దిశగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రంజాన్ కానుకగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మైనార్టీ వర్గానికి కేటాయించిన నూతన గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని, రంజాన్ పర్వదినాన ఆ కుటుంబాన్ని కొత్త ఇంటిలోకి పంపడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మండల పట్టణ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మైస సురేష్,ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి

**విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి**

- ఏఐఎస్డీఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం,నిరసన



**వరంగల్ ప్రతినిధి, మార్చి 21,తరంగాలు** : రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి రేవంత్ రెడ్డి సర్కార్ మొండి చేయి చూపించిందని ఏఐఎస్డీఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆరోపించారు. శనివారం సాకరాశి కుంట కూడలి వద్ద ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు . అనంతరం బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ శుక్రవారం అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో విద్యకు 26,674 కోట్లు మాత్రమే ప్రకటించిందన్నారు గత సంవత్సరంతో ( 7.6 ) పోలిస్తే స్వల్పంగా పెరిగిన మొత్తంగా చూస్తే 8.2శాతం మాత్రమే పెరిగిందన్నారు అంటే 0.6శాతం మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో విద్యకు 15శాతం నిధులు కేటాయిస్తామని కేవలం 0.6శాతం మాత్రమే పెంచడం సిగ్గుచేటని అన్నారు. గత ప్రభుత్వ మాదిరిగానే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని అన్నారు. కొఠారి కమిషన్ ద్వారా రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలని అన్నారు బడ్జెట్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలపై ప్రభుత్వం రూ. 4,343 కోట్లు చేస్తామని చెప్పినప్పటికీ సుమారు రూ. 9,500 కోట్లకు పేరుకుపోయాయి అని వారు విమర్శించారు. ఈ రకమైన బడ్జెట్ను ఇచ్చినప్పటికీ విద్యా వ్యవస్థ ఎలా బాగుపడుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం విద్యారంగానికి కనీసం 15శాతం నిధులు కేటాయించాలని కోరారు. లేనియెడల అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్తా నాగరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా మహేష్, జిల్లా కమిటీ సభ్యులు సాయికృష్ణ, సాయికుమార్, నాయకులు విగ్నేష్, గణేష్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కాకరకాయతో ఆరోగ్యం చేదులోనే ఔషధ గుణాలు

- షుగర్ నియంత్రణలో కీలక పాత్ర
- రక్త శుద్ధికి సహజ మార్గం
- జీర్ణవ్యవస్థకు మేలు చేసే కూరగాయ



**డెస్క్, మార్చి 21 (తరంగాలు** :: చేదుగా ఉండే కాకరకాయను చాలామంది ఇష్టపడకపోయినా, ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పోషకాలు శరీరానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి కాకరకాయ ఒక సహజ ఔషధంలా పనిచేస్తుంది. కాకరకాయలో "చారంటిన్" అనే పదార్థం ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు దీనిని ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కాకరకాయ రసం తాగడం వల్ల కూడా మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపించి చర్మ సమస్యలను తగ్గిస్తుంది. మొటిమలు, చర్మ రోగాలు తగ్గడానికి కూడా కాకరకాయ ఉపయోగపడుతుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో కూడా ఇది సహాయపడుతుంది. గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. కడుపు శుభ్రంగా ఉండేలా చేస్తుంది. ఆకలి పెరగడంలో కూడా కాకరకాయ ఉపయోగపడుతుంది. అయితే కాకరకాయను ఎక్కువగా తీసుకోవడం కూడా మంచిది కాదు. మితంగా తీసుకుంటేనే మంచి ఫలితాలు వస్తాయి. గర్భిణీలు, చిన్నపిల్లలు వైద్యుల సలహా తీసుకుని మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తంగా కాకరకాయ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సహజ ఆహార పదార్థమని చెప్పవచ్చు.

# పసుపుతో ముఖం అందంగా సహజ సౌందర్యానికి ఉత్తమ పరిష్కారం

- మొటిమలు, మచ్చలకు సహజ ఔషధం
- చర్మం కాంతివంతంగా మారేందుకు ఉపయోగం
- ఇంట్లోనే సులభంగా ఫేస్‌ప్యాక్ తయారీ



**డెస్క్, మార్చి 21 (తరంగాలు** :పసుపు అనేది మన భారతీయ సంప్రదాయంలో చాలా కాలంగా ఉపయోగిస్తున్న సహజ ఔషధ పదార్థం. ముఖ్యంగా చర్మ సంరక్షణలో పసుపు ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే యాంటీబ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మొటిమలు, చర్మ సమస్యలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. క్రమం తప్పకుండా పసుపు ఉపయోగిస్తే చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. పసుపు ఫేస్‌ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. ఒక టీ స్పూన్ పసుపులో కొద్దిగా పెరుగు లేదా పాలు కలిపి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 10–15 నిమిషాలు ఉంచి, తరువాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇది చర్మంపై పేరుకున్న దుమ్ము, మురికిని తొలగించి చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. మొటిమల సమస్య ఉన్నవారు పసుపులో తేనె కలిపి ఉపయోగిస్తే మంచి ఫలితాలు పొందవచ్చు. తేనె చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది. అలాగే పసుపు బ్యాక్టీరియాను తగ్గిస్తుంది. ఈ రెండు కలిసి మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. వారానికి రెండు నుంచి మూడు సార్లు ఈ ప్యాక్ వాడటం మంచిది. చర్మంపై మచ్చలు, టాన్ సమస్య ఉన్నవారు పసుపుతో పాటు బేసన్ (సెనగపిండి) కలిపి ఉపయోగించవచ్చు. ఇది డెడ్ స్కిన్‌ను తొలగించి చర్మాన్ని మెరుగుపరుస్తుంది. వేసవిలో ఇది ప్రత్యేకంగా ఉపయోగకరం.
చర్మానికి సహజ కాంతిని ఇస్తుంది. అయితే పసుపు ఎక్కువగా వాడితే చర్మం పసుపు రంగులోకి మారే అవకాశం ఉంది. అందుకే తగిన మోతాదులో మాత్రమే ఉపయోగించాలి. సున్నితమైన చర్మం ఉన్నవారు ముందుగా చిన్న భాగంలో పరీక్ష చేసి తర్వాత ఉపయోగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తంగా పసుపు సహజ సౌందర్యానికి మంచి పరిష్కారం అని చెప్పవచ్చు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 22 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## మధ్యాహ్న భోజన పథకంపై వ్యాఖ్యలు

- గరికపాటిపై విమర్శల వెల్లువ
- విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలతో వివాదం
- సామాజిక మాధ్యమాల్లో నెటిజన్ల ఆగ్రహం
- పేదల పరిస్థితిపై అవగాహన లేదన్న విమర్శలు



**డెస్క్, మార్చి 21 తరంగాలు :(ప్రతినిధి):** ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఒక ప్రసంగం సందర్భంగా ఆయన ఉచిత భోజనం, పుస్తకాలు, బట్టలు ఇవ్వడాన్ని తప్పుబడుతూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ముఖ్యంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులను "శోభనపు పెళ్లికొడుకులతో" పోల్చడం తీవ్ర విమర్శలకు కారణమైంది. విద్యార్థులు చదువు కోసం కాకుండా ఉచిత భోజనం కోసం మాత్రమే పాఠశాలకు వస్తున్నారనే భావం వచ్చేలా ఆయన మాట్లాడినట్లు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం అందించే సదుపాయాలు విద్యార్థుల ఆసక్తిని తగ్గిస్తున్నాయని, అవసరమైన వస్తువులను వారు స్వయంగా సమకూర్చుకుంటేనే చదువుపై శ్రద్ధ పెరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే కోడిగుడ్ల లెక్కలు చూసుకోవడంలోనే ఉపాధ్యాయుల సమయం వృథా అవుతోందని కూడా పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర ప్రతికూల స్పందన వ్యక్తమవుతోంది. పేదరికం ఎంత కఠినంగా ఉంటుందో గరికపాటికి అవగాహన లేదని పలువురు విమర్శిస్తున్నారు. కనీసం ఒక పూట భోజనం దొరుకుతుందనే ఆశతో బడికి వచ్చే నిరుపేద పిల్లలను ఇలాంటి పోలికలతో మాట్లాడటం సరికాదని అభిప్రాయపడుతున్నారు. డ్రాపౌట్‌లను తగ్గించడానికి, విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన మధ్యాహ్న భోజన పథకం ఎంతో ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పథకాలను కించపరచడం సరైంది కాదని, సమాజంలో బలహీన వర్గాల అవసరాలను గుర్తించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. మొత్తంగా ఈ వివాదం విద్య, సంక్షేమ పథకాలపై మరోసారి చర్చను రగిలించింది. గరికపాటి వ్యాఖ్యలపై ప్రజల్లో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండగా, సామాజిక బాధ్యతతో మాట్లాడాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తు చేస్తోంది.

## ఇరాన్‌పై దాడులు ముమ్మరం చేస్తాం

- ఇజ్రాయెల్ రక్షణ మంత్రి హెచ్చరిక
- సంయుక్త వైమానిక దాడులు పెంచుతామన్న ప్రకటన
- మౌలిక సదుపాయాలు, కమాండర్లే లక్ష్యమని స్పష్టం
- యుద్ధం ఆగేది లక్ష్యాలు నెరవేరినప్పుడే



**డెస్క్, మార్చి 21 తరంగాలు ::** ఇరాన్‌పై వచ్చే వారం నుంచి సైనిక దాడులు మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. ఇజ్రాయెల్, అమెరికా కలిసి సంయుక్త వైమానిక దాడులను మరింత ఉద్ధృతం చేయనున్నట్లు ఆయన వెల్లడించినట్లు ఇజ్రాయెల్ మీడియా పేర్కొంది.

ఇరాన్ పాలక వ్యవస్థతో పాటు ఆ దేశానికి కీలకమైన మౌలిక సదుపాయాలపై దాడులను మరింత పెంచుతామని కాట్జ్ స్పష్టం చేశారు. ఈ యుద్ధం లక్ష్యాలను పూర్తిగా సాధించే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపబోమని ఆయన ప్రకటించారు. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ భద్రతకు, అమెరికా ప్రయోజనాలకు ముప్పు తొలగించే దిశగా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఇరాన్ సైనిక సామర్థ్యాలను దెబ్బతీయడమే కాకుండా, ఆ దేశ పాలనా యంత్రాంగం, కమాండర్లు, వ్యూహాత్మక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుంటామని పేర్కొన్నారు. అణు ముప్పును పూర్తిగా తొలగించడం కూడా తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. ఇదిలా ఉండగా, ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. అయితే ఆ ప్రకటనకు తక్కువ సమయంలోనే ఇజ్రాయెల్ రక్షణ మంత్రి నుంచి వచ్చిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఇక ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ కూడా ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇరాన్ అణు ముప్పును నిర్మూలించడం, ఆ దేశ సైనిక శక్తిని బలహీనపరచడం, ప్రజలకు స్వేచ్ఛ కల్పించడం తమ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## డీహైడ్రేషన్ ముప్పు వేసవిలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- నీటి కొరతతో పెరుగుతున్న అనారోగ్య సమస్యలు
- శరీరంలో నీటి సమతుల్యత అత్యంత కీలకం
- చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**డెస్క్, మార్చి 21 (తరంగాలు** :వేసవి కాలం ప్రారంభమవుతున్న కొద్దీ డీహైడ్రేషన్ సమస్యలు గణనీయంగా పెరుగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతల కారణంగా శరీరంలో నీటి శాతం వేగంగా తగ్గిపోవడం వల్ల అలసట, తలనొప్పి, తల తిరగడం, నోరు ఎండిపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బయట పని చేసే వారు, చిన్నారులు, వృద్ధులు ఈ సమస్యలకు ఎక్కువగా గురవుతున్నారు. శరీరానికి తగినంత నీరు అందకపోతే రక్తపోటు మార్పులు, కిడ్నీ సమస్యలు వంటి తీవ్రమైన పరిణామాలు కూడా ఎదురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మన శరీరంలో దాదాపు 60 శాతం నీటితోనే నిర్మితమై ఉంటుంది. ఈ నీటి సమతుల్యత దెబ్బతింటే శరీరంలోని అవయవాల పనితీరు సరిగా ఉండదు. చెమట ద్వారా ఎక్కువగా నీరు కోల్పోయే వేసవిలో రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల వరకు నీరు తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. దాహం వేయకపోయినా తరచూ నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు. ముఖ్యంగా బయటకు వెళ్లే ముందు, తర్వాత నీరు తీసుకోవడం చాలా అవసరం. డీహైడ్రేషన్‌ను నివారించేందుకు కేవలం నీళ్లు మాత్రమే కాకుండా కొబ్బరి నీరు, మజ్జిగ, నిమ్మరసం, పండ్లరసాలు వంటి ద్రవాలు తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. వాటర్‌మెలన్, కర్బూజ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు తీసుకోవడం ద్వారా శరీరంలో నీటి స్థాయిని నిలబెట్టుకోవచ్చు. కాఫీ, టీ వంటి పానీయాలను అధికంగా తీసుకోవడం తగ్గించాలని సూచిస్తున్నారు, ఎందుకంటే అవి శరీరాన్ని మరింత డీహైడ్రేట్ చేసే అవకాశం ఉంది. చిన్నారులు, వృద్ధులు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు ఆడుకుంటూ నీరు తాగడం మరిచిపోతుంటారు. వృద్ధులలో దాహం అనుభూతి తక్కువగా ఉండటం వల్ల వారు కూడా తగినంత నీరు తాగరు. అందుకే కుటుంబ సభ్యులు వారికి తరచూ నీరు తాగించాలని గుర్తుచేయాలి. స్కూల్‌కు వెళ్లే పిల్లలకు తప్పనిసరిగా నీటి బాటిల్ ఇవ్వడం అవసరం. మొత్తంగా చూస్తే, వేసవిలో డీహైడ్రేషన్ ఒక సాధారణ సమస్య అయినప్పటికీ, నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. తగినంత నీరు తాగడం, సరైన ఆహారం తీసుకోవడం, వేడి నుంచి రక్షణ పొందడం ద్వారా ఈ సమస్యను సులభంగా నివారించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## కాంగ్రెస్‌పై పినరయి విజయన్ ఫైర్

- రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు
- బీజేపీ బీ టీమ్‌గా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆరోపణ
- మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శలు
- కేరళ ఎన్నికల వేళ వేడెక్కిన రాజకీయాలు



**డెస్క్, మార్చి 21తరంగాలు :** కేరళ రాజకీయాలు ఎన్నికల వేళ మరింత వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ బీజేపీ బీ టీమ్‌గా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒక మీడియా సంస్థతో మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ విజయన్ ఈ ఆరోపణలు చేశారు. కేంద్రంలోని దర్యాప్తు సంస్థలు ప్రతిపక్ష నాయకులపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ, తనపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రాహుల్ వ్యాఖ్యానించారు. దీనికి ప్రతిస్పందనగా విజయన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీజేపీకి సహకరిస్తోందని విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. మైనారిటీ, మెజారిటీ అంటూ ప్రజలను విభజించే ప్రయత్నం చేస్తోందని, బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. దేశంలో సామాజిక ఐక్యతను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఇటీవల సీపీఐ (ఎం)కు చెందిన కొంతమంది నేతలు కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయడంపై కూడా విజయన్ స్పందించారు. వ్యక్తిగత రాజకీయ లాభాల కోసం వారు ఈ నిర్ణయం తీసుకున్నారని, దీని వల్ల తమ రాజకీయ వారసత్వాన్ని దెబ్బతీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఇక కేరళలో 140 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల మధ్య విమర్శలు, ఆరోపణలు పెరుగుతూ ఎన్నికల పోటీ మరింత ఆసక్తికరంగా మారుతోంది.

## హర్మూజ్ సమీపంలో విషాదం భారత నౌక కెప్టెన్ మృతి

- గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన కెప్టెన్
- యుద్ధ ఉద్రిక్తతల మధ్య చిక్కుకున్న నౌక
- మృతదేహం స్వదేశానికి తీసుకురావాలని కుటుంబ విజ్ఞప్తి



**డెస్క్, మార్చి 21 (తరంగాలు ::** హర్మూజ్ జలసంధి సమీపంలో నిలిచిపోయిన భారత వాణిజ్య నౌకలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఆ నౌకకు కెప్టెన్‌గా విధులు నిర్వహిస్తున్న భారతీయుడు రాకేశ్ రంజన్ గుండెపోటుతో మృతిచెందాడు. భారత్‌కు చమురు తీసుకొస్తున్న 'అవానా' నౌకలో ఈ ఘటన జరగడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. జార్ఖండ్ రాజధాని రాంచీకి చెందిన రాకేశ్ రంజన్ (43) ఈ నౌకకు కెప్టెన్‌గా పనిచేస్తున్నారు. యుద్ధ పరిస్థితుల కారణంగా నౌక హర్మూజ్ జలసంధికి సమీపంలో నిలిచిపోయింది. ఈ క్రమంలో ఈ నెల 18న ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే వైద్య సహాయం అందించినప్పటికీ ప్రాణాలను రక్షించలేకపోయారు. ఉద్రిక్త పరిస్థితుల కారణంగా విమాన మార్గంలో తరలించేందుకు అనుమతులు లభించకపోవడంతో, ఆయనను పడవ ద్వారా దుబాయ్‌లోని పోర్ట్ రషీద్‌కు తరలించారు. అక్కడ చికిత్స కొనసాగుతున్న సమయంలో రంజన్ మృతి చెందినట్లు సమాచారం. ప్రాథమికంగా గుండెపోటే మరణానికి కారణమని కుటుంబసభ్యులు తెలిపారు. అయితే పోస్ట్‌మార్టం అనంతరం మృతికి గల ఖచ్చితమైన కారణాలు వెల్లడవుతాయని అధికారులు తెలిపారు. రంజన్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఇది తీరని లోటుగా మారింది. రంజన్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం చేయాలని కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జార్ఖండ్ ముఖ్యమంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులకు లేఖలు రాసినట్లు ఆయన సోదరుడు వెల్లడించారు. ఈ ఘటన సముద్ర ప్రయాణాల్లో ఉన్న ప్రమాదాలను మరోసారి గుర్తు చేసింది.

## ఇరాన్ హెచ్చరికలు

- పర్యాటక కేంద్రాలపై దాడుల ముప్పు
- అమెరికా, ఇజ్రాయెల్‌కు మద్దతు దేశాలపై టార్గెట్
- నంటాజ్ అణుకేంద్రంపై మిస్సైల్ దాడులు
- ఉద్రిక్తంగా మారుతున్న యుద్ధ పరిస్థితులు



**డెస్క్, మార్చి 21 తరంగాలు** :తమ శత్రుదేశాలతో పాటు అమెరికా, ఇజ్రాయెల్‌కు సహకరించే దేశాల్లోని పర్యాటక కేంద్రాలపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించడం అంతర్జాతీయ స్థాయిలో ఆందోళన కలిగిస్తోంది. రిక్రియేషనల్ పార్కులు, టూరిస్ట్ డెస్టినేషన్స్ వంటి ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ సైనిక అధికారి అబోల్ఫాజి షెకార్చి వెల్లడించారు. ఈ హెచ్చరికలతో యుద్ధం మరింత విస్తరించే అవకాశం ఉందన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో ఇరాన్‌లోని కీలక నంటాజ్ అణుకేంద్రంపై ఇజ్రాయెల్ మిస్సైల్ దాడులకు పాల్పడింది. శనివారం ఉదయం జరిగిన ఈ దాడుల్లో అణుకేంద్రానికి పెద్దగా నష్టం జరగలేదని ఇరాన్ ప్రభుత్వం వెల్లడించింది. ఎలాంటి రేడియేషన్ లీకేజీ జరగలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. అయితే ఈ కేంద్రంపై మళ్లీ దాడి జరగడం పరిస్థితుల తీవ్రతను తెలియజేస్తోంది. నంటాజ్ అణుకేంద్రం ఇరాన్‌కు అత్యంత కీలకమైన సదుపాయం. గతంలో కూడా ఈ కేంద్రంపై దాడులు జరిగినప్పటికీ పెద్ద ప్రమాదం తప్పింది. టెహ్రాన్‌కు దక్షిణ–ఆగ్నేయ దిశలో ఉన్న ఈ కేంద్రం అణు కార్యక్రమాలకు ప్రధానంగా ఉపయోగపడుతోంది. ఇలాంటి కీలక స్థావరాలపై దాడులు జరగడం ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఇరాన్ యుద్ధం ప్రారంభమై ఇప్పటికే నాలుగు వారాలు పూర్తయ్యాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ త్వరలో దాడులు ముగుస్తాయని ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ దాడి జరగడం పరిస్థితి ఎంత ఉద్రిక్తంగా ఉందో తెలియజేస్తోంది. మరోవైపు అమెరికా వేలాది మెరైన్ సైనికులను మోహరించడం యుద్ధం మరింత ముదిరే సూచనలుగా కనిపిస్తోంది. మొత్తంగా ఈ పరిణామాలు మధ్యప్రాచ్యంలో పరిస్థితులను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. పర్యాటక కేంద్రాలపై దాడుల హెచ్చరికలు ప్రపంచవ్యాప్తంగా భద్రతా ఆందోళనలను పెంచుతున్నాయి. పరిస్థితి ఎలా మారుతుందో అన్న దానిపై అంతర్జాతీయ సమాజం ఆతురతగా గమనిస్తోంది.